



వినియోగదారుల మన్ననలు పొందాలి

మల్లాపూర్: వినియోగదారుల మన్ననలు పొందినప్పుడే వ్యాపారం అభివృద్ధి చెందుతుందని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. శనివారం నాచారం వైజయంతి థియేటర్ సమీపంలో శ్రీరుద్ర పూజ స్టోర్‌ను ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో నిర్వాహకులు వేముల కిరణ్, బీఆర్‌ఎస్ నేతలు వేంకటేశ్వర్‌రెడ్డి, సుధాకర్, ముత్యంరెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్



ఉప్పల్: ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ –2023 ఉత్సవాలను ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. విద్యార్థులను ఆటల్లో మేటిగా తీర్చిదిద్దుతున్న పాఠశాల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జోసెఫ్, బ్రదర్ అరుణ్, ప్రకాశ్, ఉప్పల్ సీఐ గోవింద్‌రెడ్డి, తెలంగాణ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ చైర్మన్ నాగేందర్‌రెడ్డి, స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హబ్సిగూడలో గొడుగుల పంపిణీ

హబ్సిగూడ: ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని బీఆర్‌ఎస్ నాయకులు గడ్డం రవికుమార్ ఆధ్వర్యంలో రూపొందించిన గొడుగులను శుక్రవారం హబ్సిగూడలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి చేతులమీదుగా పంపిణీ చేశారు. బీఆర్‌ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, గడ్డం రవికుమార్, గరిక సుధాకర్, డాక్టర్ బీవీ.చారి, ఎండి.ముస్తాక్, నందికంటి శివ, వినీష్‌రెడ్డి, డీజే.సాయి, రాజు, గణేష్, సంధ్య, యాదమ్మ, భాగ్యలక్ష్మీ, భాగ్యరేఖ, ధనలక్ష్మీ, సబిత, కార్యకర్తలు పాల్గొన్నారు.






అభివృద్ధి పనులకు ప్రాధాన్యం

ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



మౌలాలి: డివిజన్ పరిధిలోని ఆఫీసర్స్ కాలనీలో మల్టీపర్పస్ షెడ్, ఆర్‌కెహెచ్ కాలనీ పార్కులో మహాత్మాగాంధీ విగ్రహాన్ని, భరత్‌నగర్, గాంధీనగర్‌లో నిర్మించే యూజీడీ పనులను శుక్రవారం ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు.





నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

ఉప్పల్: చెట్ల కొమ్మలు కటింగ్ దృష్ట్యా శనివారం హెచ్‌ఎండీఏ ఫీడర్- 11కేవీ పరిధిలోని ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉప్పల్ భగాయత్ ప్రాంతంలో పూర్తిగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ కిరణ్ తెలిపారు. నవభారత్ ఫీడర్ మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విజయపురికాలనీ నుంచి భగాయత్ వరకు కరెంటు ఉండదని తెలిపారు.

రోడ్డు వెడల్పు పనుల నిమిత్తం..

బోడుప్పల్: రోడ్డు వెడల్పు పనుల నిమిత్తం మేడిపల్లి ప్రధాన రహదారిలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ప్రదీప్‌కుమార్ వెల్లడించారు. శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శ్రీసాయి హాస్పిటల్ మెయిన్ రోడ్డు, వినాయకనగర్, ఓంవిహార్ కాలనీ, భరత్‌పురి కాలనీ, మారుతీనగర్ కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

వసంతపురి సబ్‌స్టేషన్ పరిధిలో..

మల్కాజిగిరి: వసంతపురి సబ్‌స్టేషన్ 11కేవీ బీజేఆర్ నగర్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మరమ్మతులు జరుగుతాయని ఏఈ సుధీప్‌రెడ్డి తెలిపారు. ఓల్డ్ పోస్టాఫీస్, షావాలెస్ ఏరియా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. 11కేవీ సాయిరాం ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు యాదవ్‌నగర్, మధుసూదన్‌నగర్, సంజయ్‌నగర్, ఓల్డ్ మల్కాజిగిరి, గీతానగర్ ప్రాంతాల్లో కరెంటు ఉండదన్నారు.

హష్ ఆయిల్ విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

అల్వాల్: నిషేధిత మాదకద్రవ్యాలను విక్రయిస్తున్న నిందితుడిని అరెస్టు చేసి అతడి వద్ద నుంచి రూ.42 లక్షల విలువచేసే మత్తు పదార్థాలను రాచకొండ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం రాచకొండ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిషనర్ డీఎస్. చౌహాన్ వివరాలు వెల్లడించారు. మహబూబాబాద్ జిల్లా గూడూరుకు చెందిన అజ్మీర సూర్య(34) వరంగల్ జిల్లాకు చెందిన రాము, ఒడిషాకు చెందిన లక్ష్మణ్ ఒడిషా నుంచి నిషేధిత హష్ ఆయిల్‌ను తీసుకువచ్చి వరంగల్‌లో విక్రయిస్తున్నారు. భువనగిరి ఎస్‌ఓటీ పోలీసులు సూర్యను అదుపులోకి తీసుకోగా మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. రూ.42 లక్షల విలువైన హష్ అయిల్, సెల్‌ఫోన్లు, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.

బోనాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

బోడుప్పల్: బోనాల ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని మల్కాజిగిరి ఏసీపీ నరేష్‌రెడ్డి అన్నారు. బోడుప్పల్‌లో ఆదివారం, సోమవారం జరగనున్న బోనాల పండగ సందర్భంగా శనివారం పోలీస్‌స్టేషన్‌లో బోనాల ఆలయాల కమిటీలు, ఫలహారం, తొట్టెల ఊరేగింపు నిర్వాహకులతో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలన్నారు. మేడిపల్లి ఇన్‌స్పెక్టర్ గోవర్ధన్‌గిరి, డీఐ రాము, ఎస్‌ఐలు, కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

మురుగు సమస్యకు పరిష్కారం



అల్వాల్: వెంకటాపురం డివిజన్‌లోని శివనగర్ పార్కు సమీపంలో మురుగు సమస్యల పరిష్కారానికి జీహెచ్‌ఎంసీ అధికారులు చర్యలు తీసుకోవడంపై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పార్కు సమీపంలో కొంతకాలంగా పైనుంచి వచ్చే వరుద నీటితో పాటు మురుగు నీరు చేరడంతో బురదమయంగా మారుతోంది. దీంతో కాలనీవాసులు రోడ్డు మీదుగా ప్రయాణం సాగించాలంటే ఇబ్బంది పడుతూ పార్కు, కమ్యూనిటీ హాల్‌కు రాలేకపోతున్నారు. కాలనీ అసోషియేషన్ నాయకులు క్రిష్ణగౌడ్‌తో పాటు పలువురు అధికారులకు వినతి పత్రం అందజేశారు. స్పందించిన అధికారులు సత్వర చర్యలు చేపట్టడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

